# విషయ క్రమం


| | | |
|---|---|---|
| ఇందీవరాక్షుని వృత్తాంతం – మూలం | | 1 |
| ఇందీవరాక్షుని వృత్తాంతం – పాఠ్యభాగ సారాంశం | – ఆచార్య పమ్మి పవన్ కుమార్ | 6 |
| ఇందీవరాక్షుని వృత్తాంతం – కవితా విశేషాలు | – ఆచార్య పమ్మి పవన్ కుమార్ | 12 |
| ఖాండిక్య కేశిధ్వజ సంవాదం – మూలం | | 26 |
| ఖాండిక్య కేశిధ్వజ సంవాదం – పాఠ్యభాగ సారాంశం | – ఆచార్య సాగి కమలాకర శర్మ | 39 |
| ఖాండిక్య కేశిధ్వజ సంవాదం – కవితా విశేషాలు | – ఆచార్య సాగి కమలాకర శర్మ | 49 |
| వసుచరిత్ర – మూలం | | 55 |
| వసుచరిత్ర – పాఠ్యభాగ సారాంశం | – డా. బి. జయరాములు | 65 |
| వసుచరిత్ర – కవితా విశేషాలు | – డా. బి. జయరాములు | 71 |
| నారద గాన మాత్సర్యం – మూలం | | 84 |
| నారద గాన మాత్సర్యం – పాఠ్యభాగ సారాంశం | – డా. దత్తయ్యం అట్టెం | 89 |
| నారద గాన మాత్సర్యం – కవితా విశేషాలు | – డా. దత్తయ్య అట్టెం | 93 |
| సుశీలోపాఖ్యానం – మూలం | | 101 |
| సుశీలోపాఖ్యానం – పాఠ్యభాగ సారాంశం | – డా. టి.సతీశ్ | 113 |
| సుశీలోపాఖ్యానం – కవితా విశేషాలు | – డా. టి.సతీశ్ | 123 |
| కచ దేవయాని వృత్తాంతం – మూలం | | 132 |
| కచ దేవయాని వృత్తాంతం – పాఠ్యభాగ సారాంశం | – డా. యల్లంభట్ల నాగయ్య | 140 |
| కచ దేవయాని వృత్తాంతం – కవితా విశేషాలు | – డా. యల్లంభట్ల నాగయ్య | 147 |
| శ్రీ కాళహస్తీశ్వర శతకం – మూలం | | 155 |
| శ్రీ కాళహస్తీశ్వర శతకం – పాఠ్యభాగ సారాంశం | – ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి | 159 |
| శ్రీ కాళహస్తీశ్వర శతకం – కవితా విశేషాలు | – ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి | 165 |
| హరిశ్చంద్ర వేట – మూలం | | 169 |
| హరిశ్చంద్ర వేట – పాఠ్యభాగ సారాంశం | – డా. గండ్ర లక్ష్మణ రావు | 179 |
| హరిశ్చంద్ర వేట – కవితా విశేషాలు | – డా. గండ్ర లక్ష్మణ రావు | 186 |
| తెలంగాణ కీర్తనా సాహిత్యం – మూలం | | 193 |
| తెలంగాణ కీర్తనా సాహిత్యం – పాఠ్యభాగ సారాంశం | – ఆచార్య వై. రెడ్డి శ్యామల | 198 |
| తెలంగాణ కీర్తనా సాహిత్యం – కవితా విశేషాలు | – ఆచార్య వై. రెడ్డి శ్యామల | 202 |
| చంద్రికా పరిణయం – మూలం | | 208 |
| చంద్రికా పరిణయం – పాఠ్యభాగ సారాంశం | – డా. దహగం సాంబమూర్తి | 215 |
| చంద్రికా పరిణయం –కవితా విశేషాలు | – డా. దహగం సాంబమూర్తి | 221 |

# నారద గాన మాత్సర్యం - పాఠ్యభాగ సారాంశం

**ఉద్దేశ్యం :** వ్యక్తి తనను తాను ఉద్ధరించుకునే ప్రయత్నం చేస్తూ ఉండాలి. దానికి నిరంతర అధ్యయనం ప్రధానం. అదేవిధంగా విద్య ఎంత వచ్చినా వినయం ప్రధానం. తనకు వచ్చిన విద్య గొప్పదిగా భావన చేస్తూ, ఇతరులను తక్కువ చేసి చూడడం, అహంకారులు చేసే పని. అసూయ అసలే పనికి రాదు. ప్రక్కవాళ్ళు పొందే గౌరవాన్ని మాత్సర్యంతో చూడడం వల్ల తమకే ఇబ్బంది కలుగుతుంది. అటువంటి జీవితం పనికిరాదు అనే సందేశంతో కూడుకున్న కథను తెలియజేసేందుకు ఈ నారద గాన మాత్సర్యం అనే కథ ఉద్దేశించబడింది.

**ప్రస్తావన :** రాయల కాలంలోని ప్రముఖ కవుల్లో ప్రముఖుడు పింగళి సూరన. ఇతడు 16వ శతాబ్ది ఉత్తర భాగం నాటి వాడని భావిస్తున్నారు. సూరన భక్తిశీలుడు. అనన్య కల్పనా ధురీణుడు. సూరన రచనలలో విశేషమైనది కళాపూర్ణోదయం. ఇది ఎనిమిది ఆశ్వాసాలు గల అద్భుత ప్రబంధం. విష్ణుభక్తి పారమ్యాన్ని బోధించే ఈ ప్రబంధంలో ఎన్నో గొప్ప ఉపాఖ్యానాలున్నాయి. నారద గాన మాత్సర్యం కూడా అటువంటి ఉపాఖ్యానమే. కళాపూర్ణోదయంలోని ద్వితీయాశ్వాసంలోనిదీ పాఠ్యభాగం.

**పాఠ్యభాగ నేపథ్యం :** ఈ ఉపఖ్యానాన్ని కలభాషిణి దగ్గరకు వెళ్ళిన సిద్ధుడు తన మహిమ తెలియజేయడానికి ఆమెతో చెప్పాడు. నారదుడు ద్వారకా నగరంలో సంగీత విద్య పూర్తియైన తర్వాత వెళ్ళుతూ సంగీతం గొప్పదనాన్ని, దాని అభ్యసించుటకు తాను పడిన పాట్లను మణికంధరుడికి తెలిపినాడు. అతడు 'తుంబురునిపై మీకు మాత్సర్యం కలుగడానికి కారణం తెలుపు'మన్నాడు. దానికి నారదుడు అతనికి తెలిపినట్లు సిద్ధుడు కలభాషిణితో చెప్పాడు.

**పాఠ్యభాగ సారాంశం** : విష్ణుమూర్తి సాటిలేని సంపదలు గలవాడు. ఒక రోజున వైకుంఠంలో సజ్జనులను కాపాడుటయందే నిష్ఠ కలవాడై మహాసభలో పెద్ద కొలువు తీరి ఉన్నాడు. ఆయనను బ్రహ్మాది దేవతలు కొలుస్తున్నారు. మునీశ్వరుల సమూహాలు వేదాంత వాక్యాలతో స్తోత్రం చేస్తున్నారు. కౌండిన్యుడు, అత్రి, మరీచి, దక్షుడు, కపిలుడు, అగస్త్యుడు, గౌతముడు, అంగిరసుడు, శాండిల్యుడు, క్రతువు, కణ్వుడు, కుత్సుడు, భృగువు, విశ్వామిత్రుడు, మైత్రేయుడు, మార్కండేయుడు, ఆసురి, వామదేవుడు, కపి, దుర్వాసుడు, బకుడు, వ్యాఘ్రపాదుడు, మాండవ్యుడు మొదలైన మహామునులు ప్రేమలుప్పొంగగా ఆ విష్ణుమూర్తిని సేవించడానికి వెళ్ళారు. అప్పుడు నేను, తుంబురుడు, విశ్వావసుడు మొదలగు వీణాధరులమైన కొంతమందిమి గాఢమైన భక్తి, కోరికలతో అక్కడికి వెళ్ళాం. దేవతల, మునుల సమూహాలు వచ్చి కొలుస్తున్న సమయంలో విష్వక్సేనుడు చేతిలో కర్ర పట్టుకొని అందరినీ